Reg. No. M. 3152.

27-5-49 శుక్రవారము

# లండన్ నిర్ణయానికి కాంగ్రెస్ ముద్ర

ESTD 1930

# జమీన్ రైతు

2 అణా

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

| సంపుటి 20 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 21 |
|---|---|---|

## ఆసేతు హిమాచల పర్యంతం

జయపూర్ కాంగ్రెస్ మహాసభ తర్వాత ప్రథమ పర్యాయంగా అఖిలభారత కాంగ్రెస్ [illegible] సమావేశం యీనెల 21, 22 తేదీలందు [illegible]దర్లో జరిగింది. ఎంతో మంది సభ్యులు వివిధ సమస్యలపై అనేక తీర్మానాలను చర్చకు పెట్టారు కాని అవి ఎంతమాత్రం చర్చించబడ్డవో తెలియదు. కాంగ్రెస్ కార్యవర్గం తయారుచేసి అధికారయుతంగా ప్రవేశపెట్టిన కామన్వెల్తులో యిండియా చేరిక తీర్మానమొక్కటే మాత్రం దీర్ఘ చర్చ తర్వాత ఆమోదించబడింది. రా. కేంద్ర ప్రసాద్ చే అధికారయుతంగా ప్రవేశపెట్టిన తీర్మానం యిది:—

"కామన్వెల్తులో భారతదేశం సభ్యత్వం వహించేవిషయమై యిండియాప్రభుత్వ సమ్మతించిన ఒడంబడికను-కామన్వెల్తు ప్రధానుల సమావేశం ముగిసినసమ్మతి, లండనులో 1949 ఏప్రిల్ 27 తేదీన వెయ్యబడిన అధికార ప్రకటనలో వివరించబడిన ఒడంబడికను-అఖిలభారత కాంగ్రెస్‌సంఘం పరిశీలించి, భారతదేశం తరఫున తీసుకోబడ్డచర్యను ధృవపరుస్తున్నది. భారత [illegible]దేశకవిధానాన్నిగూర్చి జయపూర్ కాంగ్రెస్ మహాసభచేసిన తీర్మానంలోని ఆదేశానికి అనుగుణంగానే యీచర్య తీసుకోబడిందని, సభ్యదేశాల సర్వ స్వతంత్రతకు స్వేచ్ఛానుసారం వ్యవహరించడానికిగల స్వాతంత్ర్యానికి భంగం కలుగనిరీతి ఏర్పడుతున్న కొత్త కామన్వెల్తు వ్యవస్థలో సభ్యత్వంవహిస్తూగూడా తన సర్వ స్వతంత్ర్యాధికారాలను యిండియన్ రిపబ్లిక్ పరిరక్షించుకోడానికి యీచర్యవల్ల వీలుకలుగుతున్నదని అఖిలభారత కాంగ్రెస్ సంఘం అభిప్రాయపడుతున్నది."

వచ్చిన స్వాతంత్ర్యాన్ని దృఢపరచుకోడానికి, ఆర్థికంగా బలపడడానికి, ప్రపంచంలో శాంతి కాపాడడానికి కామన్వెల్తు నిర్ణయం తోడ్పడుతుందని, ఇదేఒడంబడిక యితర అన్ని దేశాలతో చేసుకోవాలంటే కనీసం రెండు మూడు సంవత్సరాలు పడుతుందని, అందువల్లే యిది ఉత్తమమయిందనీ, కావున యీ తీర్మానాన్ని ఆమోదించవలసిందని పండిట్ జవహర్లాల్ నెహ్రూ సభ్యులను అభ్యర్థించాడు.

ఈ విషయం ఏ. ఐ. సి. సి. కి సమర్పించడానికి ముందే లండన్ నిర్ణయాన్ని భారత రాజ్యాంగ పరిషత్తు ఆమోదించిన తరువాత జరిగింది. పార్టీ దృష్టితో చూస్తే ముందు కాంగ్రెస్ ఆమోదం పొందిన తర్వాతగదా, అధికారరీత్యా ఆమోదించాలి అనే విమర్శ ప్రబలంగా బయలుదేరింది. జరిగింది తప్పేనని, ముందు ఏ. ఐ. సి. సి. చర్చించిన తర్వాతనే, రాజ్యాంగపరిషత్తులో ప్రవేశపెట్టి వుండవలసిందని, కాని అఖిలభారత కాంగ్రెస్ సంఘాన్ని అంతత్వరగా సమావేశపరచడం సాధ్యంగానిపని గాబట్టి, ఈవిధంగా జరుగవలసి వచ్చిందని నెహ్రూ సమాధానం చెప్పుకొన్నారు.

"ఈ ఒడంబడికను ప్రతిఘటించువారి వాదానికి బలంలేదు" అని యు. పి. ప్రధాని పండిట్ గోవిందవల్లభపంత్ తీర్మానాన్ని బలపరచాడు.



30.5.49 తేదీన కెనడాలో జరుగబోవు అంతర్జాతీయ ధాన్యోత్పత్తిదార్ల మహాసభకు భారత ప్రతినిధివర్గ నాయకుడుగా ఆచార్య రంగాగారు ఈ 25 తేదీ లండన్ వెళ్లినారు. అచ్చట కామన్వెల్తు వ్యవహారాల డిప్యూటీమంత్రి గార్డన్ వాకర్‌ను, యితర ఆర్థిక శాస్త్రవేత్తలను కలుసుకుంటారట. తిరుగా జూన్ 20 తేదీ స్వదేశం చేరుదురు.

ఆచార్య రంగాలాంటి నాయకులుగూడా [illegible] ఉండిపోయారు. చర్చలో తీవ్రంగా పోరడానికి, అగ్రనాయకుల మాటంటే వెరవడం ఒక కారణమైనా, అనుమస్క[illegible] అంత అంగీకారం తెలపలేదంగూడా ఒక కారణమేమో? [illegible] విధానాన్ని [illegible] ఒక వ్యాసంలో ఆచార్యరంగాగారు రిలాయిస్తున్నారు.

"...మలయాలో నేడు జరుగుతున్న [illegible] మందరం తప్పక ఆలోచించవలసినదై యున్నది. మలయాలో కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్నది హింసాత్మక విధానమనేది 'యిదార్థ' విషయమే. అది హింసాత్మక చర్యలకు [illegible] [illegible] పోరాటాన్ని కుదుమట్టించడం, అవశ్యం జరుగవలసిందే. అదర్యలు జాతీయ ప్రతిబింబం కానివృంటే, [illegible] ప్రభుత్వమంతా దాన్ని సమర్థించుటకు అవకాశముండేది. కాని ఇందులో బ్రిటీషువారి పాత్రను మనం సమర్థించగలమా? [illegible] సంగతేలుండనివ్వు, [illegible] ఆఫ్రికా కాలనీలలో బ్రిటను అవలంభిస్తున్న విధానం అంతగౌరవం గాలేదు. ఇంకో [illegible] విషయంలో గ్రేట్ బ్రిటన్ అవలంభించిన విధానం తప్పక ఆక్షేపణకరమైంది. [illegible] దృష్టిలో పెట్టుకొని, మన గ్రేట్ బ్రిటన్‌తో ఏకీభవించాలంటే మేమెగామండా. కామన్వెల్తులో ఒక భాగస్తురాలుగా వుండడమా అనేది మనం నిర్ణయించుకోవలసివుంది. బ్రిటన్ తన సామ్రాజ్యతత్వానికి తిలోదకాలిచ్చి, కాలనీలకు స్వాతంత్ర్యమిచ్చి, వాటిలో బలవత్తరమైన, స్థిరమైన జాతీయప్రభుత్వాలు నెలకొల్పితే, కామన్వెల్తుతో మనం సంబంధం పెట్టుకొన్నదానివల్ల ప్రపంచ పురోభివృద్ధికి నిరభ్యంతరంగా ఎంతో తోడ్పడం కాగలదు. అలాటిసురిదం సంప్రాప్తమయ్యేవరకు, మనం కామన్వెల్తుతో పెట్టుకొనబోవు సంబంధం,

## ఏ. ఐ. సి. సి. సమావేశం ★ రాజ్యాంగ పరిషత్తు

'లండన్ ఒడంబడికవల్ల ప్రపంచశాంతి ప్రియులు బలహీనులయ్యారని పండిట్ పంత్ పార్లమెంటరీ కార్యదర్శి గోవిందమాహే తీర్మానాన్ని ప్రతిఘటించాడు.

భారతదేశానికి తక్కిన కామన్వెల్తు రాజ్యాలతో సమానహోదా వున్నట్లయితే 30 కోట్ల ప్రజానీకంగల భారతదేశం అధ్యక్షుడే కామన్వెల్తుకు అధిపత్యంవహించాలని ఒక సభ్యుడు సూచించాడు.

ప్రతిఘటించినవారికి చర్చకు నిర్ణయింపబడ్డ కాలవ్యవధి చాలాకొద్దిగా వున్నట్టుంది. రాజ్యాంగ పరిషత్తులో విచారణ[illegible]బడి తీర్మానాన్ని వాయిదావేయమన్న సెక్సేనా మాట్లాడుటకు ఒక్కనిముషం మాత్రం యిచ్చారు. ప్రతిఘటించిన వారివాదాలు యిలావుండగా, బలపరచినవారివాదం 'అనుక్షణం పరివర్తనం పొందుతున్న ప్రస్తుత ప్రపంచపరిస్థితిలో ఏదో ఒకకూటమితో ఇండియాపొత్తు పెట్టుకొనడమే అవసరమైతే ఎరిగినవారితోనే పెట్టుకోవడం మంచిదని' సాగి[illegible] పోయింది—

ఏమైనా యీ తీర్మానంపై చెప్పుకోదగ్గ సభ్యులు మాట్లాడినట్లులేదు. రాజ్యాంగపరిషత్తులో "శిక్షణ"కు లోబడి చర్చల పరిమితం చేసుకొన్నట్లే, యిప్పుడూ జరిగిపోయింది. ఇదివరకు అఖిలభారత కాంగ్రెస్‌సభల చర్చలలో ప్రముఖంగా పాల్గొంటున్న

—తరువాయి 12 పేజీలో.

4-6-49 శనివారం ❋ గుండాలమ్మపాళెమున

రాత్రి 10 ఘంటలకు

ఏలూరు ప్రభాత్ థియేటర్సువారి

### పాండవ ఉద్యోగవిజయములు

| | |
|---|---|
| శ్రీ బందా కనకలింగేశ్వరరావు | శ్రీకృష్ణ |
| ,, యస్. వి. రాజారావునాయుడు | దుర్యోధన |
| ,, ఎ. వి. సుబ్బారావు | కర్ణ |
| శ్రీమాన్ పంచాంగం | ధర్మరాజు |
| శ్రీ మొలకలూరు గోపాలరావు | భీమ |
| ,, బి. వి. రంగారావు | అర్జున |
| ,, గుడిమెట్ల సుబ్బారావు | అశ్వత్థామ |
| ,, బండారు వెంకటేశ్వర్లు | ద్రౌపది |

సంగీతం: ఆకుల నరసింహారావు

రేట్లు వన్నరోట: రు 5, 3, 2, 1, 0-8-0.

మహత్యాలవంటి 300 పద్యములతో ఆబాలగోపాలము ఆనందింపదగిన ఆద్వితీయమైన నాటక ప్రదర్శనము.

☞ టిక్కెట్లు నాటకముకు ముందు పొందవచ్చు [illegible]

( 1 పేజి తరువాయి )

యితరకేంద్రాల నిరోధములో కూడా విఘ్నములను కలిగించు... మరియు వుపయోగించుకుందామని ధైర్యపడు...న్నాము" అని అన్నారు రంగాగారు. ఇలాటి అభిప్రాయాల్నే కాంగ్రెస్‌లోని అనేకమందిసభ్యులు కలిగివుండినారుగాని, ఇదే పట్ల వీటిగ్రహించగా ప్రవేశపెట్టబడిన తీర్మానాన్నే ఆమోదించవలసి వచ్చింది.

* * *

ఈ తీర్మానం తీవ్రంగా ప్రముఖంగా చర్చకు వచ్చింది కాంగ్రెస్ మంత్రివర్గాలలో ప్రబలిపోయిన అవినీతి, లంచగొండితనం: కాంగ్రెస్ సంస్థలలోని లోటుపాట్లు, వాటినివారణకు తీసుకోవలసిన చర్యలగూర్చి చర్చ. ఈ చర్చ 5 గంటలకాలం రహస్యంగా జరిగింది. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్, మంత్రివర్గాల సంబంధ బాంధవ్యాలు యిదివరకు ఉద్దేశమైన నిర్ణయం జరగలేదుగనుక యిద్దరి మధ్య అభిప్రాయభేదాలు వస్తున్నవి. కొన్ని సందర్భాలలో మంత్రివర్గాలు ప్రజాభిప్రాయప్రకారం నడవటంలేదని, ప్రభుత్వాలతో కాంగ్రెస్‌వాదులు సహకరించాలని అన్నాడట. సహాయ మంత్రి వర్గాలలోవున్న అవినీతిని ఒప్పుకొంటూ, అవి అతిశయోక్తితో కూడివుంటున్నవని, కాంగ్రెస్ వాదులు నిర్మాణకార్యక్రమాన్ని అమలుపరిస్తే, ఈ దురాచారాన్ని రూపుమాపుటలో ప్రభుత్వాలకు సహాయకారులు కాగలరన్నారు. నిర్మొగమాటంగా మంత్రివర్గాలలో, కాంగ్రెస్‌లో వున్న అవినీతిని, అక్రమాలను ఎత్తిచూపి గాంధీ శిష్యశేఖరులు ఆచార్య కృపలానీ మాట్లాడుతూ కాంగ్రెస్‌వాదులు తెలియజేసిన లంచగొండితనం కేసులవిషయంలో ప్రభుత్వం తగిన శ్రద్ధతీసుకోవడంలేదని, చిక్కులు సంభవించినప్పుడుమాత్రం గాంధీజీ బోధలను వల్లిస్తున్నారని, గాంధీజీ తానుచేసిన తప్పును తాను ఒప్పుకొనేవాడు గనుక, ప్రభుత్వాలు ఆయన బోధనలను అనుసరించేట్లయితే అవి చేసినతప్పులను, తమకువచ్చిన చిక్కులను బాహాటంగా ప్రకటించుకోవాలని, నిశితంగా విమర్శించారట. మరి 14 మంది సభ్యులుకూడా ఘాటుగా విమర్శించారట. కాని వీటినివారణకు, ప్రజల్లో వ్యాపించియున్న అపోహలను రూపుమాపుటకు ఏక నిర్దిష్టమైన కార్యక్రమం నిర్ణయంకానట్లు తెలుస్తున్నది.

* * *

రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు, రాష్ట్ర శాసన సభ్యులు సంవత్సరాని కొకసారి సంయుక్త సమావేశం జరపాలని; వల, మరి తత్వాలను ప్రచారంచేవారని, ఆధిక్యతవిరోధకులను ప్రతిఘటించేనిమిత్తం వివిధరాష్ట్ర భాషలలో కాంగ్రెస్ అధికారపత్రికలు నడపాలని; స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పాల్గొనక, సభ్యులను వ్యక్తిగతంగా పాల్గొననివ్వాలనే అనేకతీర్మానాలు చర్చకువచ్చినవి గాని ఏమి జరిగింది తెలియదు.

★

18 తేదీ నుండి రాజ్యాంగపరిషత్తు క్లాజువారీ చర్చ ప్రారంభించి దాదాపు 40 క్లాజులను అంగీకరించింది.

అసెంబ్లీ అయిదు సంవత్సరాలుగా, కౌన్సిల్ కు మాత్రం రెండేళ్లకొకసారి మూడో వంతు సభ్యులకు ఎన్నికలు జరగాలని, అసెంబ్లీకి పోటీచేసే సభ్యుడు కనీసం 25, కౌన్సిల్ కు పోటీచేసేవారికి కనీసం 30 సంవత్సరాలు వయస్సుండాలని నిర్ణయించారు.

భారతదేశ ఉపాధ్యక్షుడు స్టేట్ కౌన్సిల్ అధ్యక్షుడుగావాలని, కౌన్సిల్ ఉపాధ్యక్షుణ్ణి కౌన్సిల్ ఎన్నుకోవాలని, అసెంబ్లీ అతనిసభ్యత్వ కాలంవరకు వుండాలని తీర్మానించారు. స్పీకర్ ఎన్నిక విధానం; స్పీకరు, అధ్యక్షులపై తీర్మానం చేస్తే తీర్మానం ప్రవేశపెట్టేవిధం తెలియజేయు క్లాజులు ఆమోదించబడినవి. పార్లమెంటు, స్టేట్ కౌన్సిల్ రాష్ట్రశాసనసభలలో ఏకంటిలోకూడా ఒక్క సభ్యత్వంకంటే వుండకూడదని నిర్ణయించారు. పార్లమెంటుసభ్యులకు జీతభత్యం జరిగేటప్పుడు యిప్పటివరకే లేనాటు. అలవెన్సులు యివ్వబడాలని తీర్మానించారు. పార్లమెంటులో సభ్యుల వుపన్యాసాలకు కోర్టులలో విచారించరాదనే క్లాజు అంగీకరించారు. 90 నుండి 99 వరకుగల క్లాజులపైన వాయిదావేశారు.

న్యాయవిచారణలో వున్న విషయాలపయి పార్లమెంటు చర్చించరాదని, పార్లమెంటులో జరిగేటటువంటి కార్యక్రమంపై అధికారంతో ఆక్షేపణలు తెల్పరాదనే క్లాజు ఆమోదించబడినవి. అధ్యక్షుని అధికారాలకు సంబంధించిన క్లాజుకూడా ఆమోదించబడింది. యిండియా యూనియనులో ఒక సుప్రీంకోర్టు వుండాలని, చీఫ్‌జస్టిస్, ఏడుగురుకు తక్కువ గాకుండా పార్లమెంటు నిర్ణయించినంతమంది జడ్జీలను నియమించాలని, ఆకోర్టులోని ప్రతిజడ్జీని యిండియా ప్రెసిడెంటు నియమించాలని, ఈ కోర్టులోని ప్రతిజడ్జి 65 సంవత్సరాల వయస్సులో వుండవచ్చని చెప్పే 103 క్లాజు కూడా అంగీకరింపబడింది.


## 155 షేర్లు యాలంప్రకటన

—*—

నెల్లూరు సబార్డినేట్ జడ్జికోర్టులో.

E. P. No. 78 of 1948 O. S. No. 18[illegible] of 1946

తేరాల సుబ్బరామిరెడ్డి ... —వాది.

యాకలపోలు రామచంద్రారెడ్డి .... —ప్రతివాది.

యీ పైదావా డిక్రీలో ప్రతివాదికి నేషనల్ ... బ్యాంకులో యుండు 155 షేర్లు యీ పైందువ వాది, ప్రతివాదిమీద పొందియున్న డిక్రీబాకీకిగా జప్తికాబడియున్నవి. సదరు 155 షేర్లను బృందావనంలో నా ఆఫీసులో తే 20-6-1949 ది సోమవారం ఉదయం 8 గంటలకు బహిరంగముగా యాలంవేయబడును. 12-5-49 తేదీ జరిగిన యాలంలో శ్రీ పల్లంరెడ్డి వెంకటకృష్ణారెడ్డిగారు షేరు 1-కి రు 10-0-0 లు వంతున పాటపెట్టియున్నారు. సదరు 20-6-49 తేది యాలము పూర్తి చేయబడును. పాటదారు వెంటనే పూర్తిపైకము చెల్లించనిచో పాటదారు ఖర్చులతో తిరిగి యాలం వేయించుకోవలెను. రు 100-0-0 లు ధరావత్తు చెల్లించి పాటలు పెట్టవలయును. ఇతరవిషయములు కమీషనరువలన తెల్సుకోవచ్చును.

బృందావనం } నెల్లూరు. సి. యల్. శాస్త్రి, కమీషనరు.

(24-5-49)



నెల్లూరు మణిటాకీసులో

28-5-49 నుండి ★ పండ్రెండవ వారం

పంచరంగులతో ప్రజారంజకమగు



శోభనాచలవారి

కీలుగుఱ్ఱం

అంజలీదేవి ★ నాగేశ్వరరావు

★ ★ ★ ఈదినమే చూడండి ★ ★ ★


Printer Publisher & Managing Editor N. V. Rama Naidu ZaminRyot Power Press 170 Thipparajuvari St., Nellore